ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- ఊపిరి పీల్చుకున్న అధికారులు
- కూకట్‌పల్లిలోని 37 పరీక్షా కేంద్రాలలో 245 మంది విద్యార్థుల గైర్హాజరు



పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ప్లకార్డుతో ఆల్‌దిబెస్ట్ చెబుతున్న బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు

కూకట్‌పల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పరిధిలోని 37 కేంద్రాలలో తొలి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఇంటర్మీడియట్ విద్యాధికారులు తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోఉన్న 150 పరీక్షాకేంద్రాలో అత్యధికంగా 37 పరీక్షా కేంద్రాలు కూకట్‌పల్లి పరిధిలో ఉన్నాయి. అందులో 19,582 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 245 మంది గైర్హాజరయ్యారు. ఉదయం 9గంటలకు పరీక్షలు ప్రారంభం కావడంతో విద్యార్థులు చాలాచోట్ల ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఈసారి 5నిమిషాలు అదనంగా సమయం కేటాయించడంతో విద్యార్థుల తలిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అత్యధికంగా కూకట్‌పల్లిలోనే పరీక్షా కేంద్రాలు ఉండడంతో కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రతి పరీక్షాకేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. తొలిరోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.


కూకట్‌పల్లిలో ఒక కళాశాల పరీక్షాకేంద్రంలో గది వివరాలు పరిశీలిస్తున్న విద్యార్థులు

7 గంటలకే పరీక్షా కేంద్రాలకు..

బాలానగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్ష ఉండడంతో 7 గంటలకే విద్యార్థులు, వారి తల్లి తండ్రులు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకుని చెట్లకింద, అరుగులపై కూర్చొని పరీక్షా సమయం వరకు వేచి ఉన్నారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. చింతల్ పాపయ్యయాదవ్‌నగర్‌లో ఉన్న రెయిన్‌బో ఇంటిగ్రేటెడ్ జూనియర్ కాలేజీ, పట్వారి ఎన్‌క్లేవ్‌లోని శ్రీచైతన్య, ఐడీపీఎల్ ఏపీహెచ్‌బీ కాలనీలోని గీతాంజలి కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసులు ప్లకార్డులు పట్టుకుని ఆల్‌ది బెస్ట్ చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించారు. బాలానగర్ ఏసీపీ హనుమంతరావు ఆదేశాల మేరకు సీఐ నర్సింహరాజు తన సిబ్బందితో కలిసి పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారు.

ట్రాఫిక్ చిక్కులు


కూకట్‌పల్లి మెట్రోపిల్లర్ 817 సమీపంలో ఉన్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్‌లో ఇరుకున్న విద్యార్థులు

కూకట్‌పల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షలు ప్రారంభం కావడంతో రోడ్లపై ఒక్కసారిగా రద్దీ పెరిగింది. ఉదయం 8.30నుంచి 9గంటల వరకే పరీక్షా కేంద్రాలకు అనుమతి ఉండటంతో విద్యార్థులు తల్లిదండ్రులు వేలాదిగా తమ వాహనాలు తీసుకుని రావడంతో ట్రాఫిక్ చిక్కులు ఎదరయ్యాయి. కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం 23 ఇంటర్ పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. సుమారు 13 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కూకట్‌పల్లి మెట్రో నుంచి వై జంక్షన్ వరకు ప్రతిరోజు వేలాది వాహనాలు నిత్యం రాకపోకలు జరుగుతుంటాయి. ప్రధాన రహదారి కావడంతో వేలాది వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగానే ఉంటుంది. ముఖ్యంగా ఆటోలు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తుండటంతో వచ్చిపోయేవారికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మరోవైపు ఈనెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు ఉండటంతో తల్లిదండ్రులు స్వయంగా తమ పిల్లలతో పరీక్షా కేంద్రాలకు రావడంతో బుధవారం ఒక్కసారిగా ట్రాఫిక్ చిక్కులు ఎదురయ్యాయి. మెట్రో పిల్లర్ 817 సమీపంలో 5నుంచి 6 పరీక్షాకేంద్రాలు ఒకేచోట ఉండటంతో అక్కడకు చేరుకున్న విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి.


ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

ఎంపీ ఈటలను కలిసిన నేతలు

అల్లాపూర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): బీజేపీ మేడ్చల్ జిల్లా సెక్రెటరీ పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ బుధవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో భేటీ అయ్యారు. అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్‌లో గల కమ్యూనిటీ హాల్‌లోని పై అంతస్తు.. రోడ్డు నెం.8, 9, 10, 11 లలో సీసీ రోడ్డు అభివృద్ధికి గానూ సుమారు రూ.78 లక్షల వరకు అంచనా ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు ఎంపీ రాజేందర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే నిధులు మంజూరుచేసి పనులు ప్రారంభిస్తారని శ్రీనివాస్ తెలిపారు. ఈటలను కలిసిన వారిలో శ్రీనివాస్ యాదవ్‌తో పాటు బీజేపీ అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అంకిత్ సింగ్, లాల్ సింగ్, పిండి కిరణ్ పాల్గొన్నారు.


ట్రీనిటీ మెటల్ ఇండస్ట్రీస్ కంపెనీని సీజ్‌చేస్తున్న అధికారులు

ఆస్తిపన్ను చెల్లించని కంపెనీ సీజ్

బాలానగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఆస్తిపన్ను చెల్లించని కంపెనీని జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. బాలానగర్ కో ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ట్రీనిటీ మెటల్ ఇండస్ట్రీస్ (ఇంటి నెం. 6-9-15/ఎస్ఆర్) నిర్వాహకులు ఆస్తిపన్ను చెల్లించనందుకు అధికారులు సీజ్ చేశారు. లీజ్ స్థలాన్ని తమకు కేటాయిస్తే ఆస్తిపన్ను తామే చెల్లిస్తామని ఇండస్ట్రీలో షెడ్లు వేసుకున్న కొందరు కోర్టును ఆశ్రయించారు. పూర్వాపరాలు పరిశీలించిన కోర్టు అలా కుదరదని తేల్చి కేసును కొట్టివేసింది. దీంతో జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ అధికారులు ఆస్తిపన్ను రూ.1,15,08,150 చెల్లించాలని పలుమార్లు ఇండస్ట్రీ నిర్వాహకులకు చెప్పినా పన్ను చెల్లించకపోవడంతో బుధవారం మూసాపేట్ సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ (ఏఎంసీ) మురళీ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ఏఎంసీ టీకే. ప్రభాకర్, టాక్స్ ఇనిస్పెక్టర్ అజీముద్దీన్‌తో కలిసి కంపెనీని సీజ్ చేశారు. అధికారులు మాట్లాడుతూ, సకాలంలో ఆస్తిపన్ను బకాయిలు చెల్లించనట్లయితే వాటిని కూడా జప్తుచేస్తామని డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ హెచ్చరించారు.


మురుగు నీటి సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

పేదలను పట్టించుకోని కాంగ్రెస్ : నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్‌ను సమస్యలు లేని డివిజన్‌గా చూడాలన్నదే తన లక్ష్యమని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. బుధవారం ఆయన డివిజన్ పరిధి హస్మత్‌పేట వడ్డెర బస్తీలో జీహెచ్ఎంసీ అధికారులతో పర్యటిస్తూ బస్తీ వాసుల సమస్యలను తెలుసుకున్నారు. బస్తీతో డ్రైనేజీ సమస్య, విద్యుత్ దీపాల సమస్య ఉన్నదని వాటిని పరిష్కరించాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ విషయాన్ని అధికారులకు వివరించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అనంతరం కొందరు వృద్ధులు తమకు పెన్షన్లు రావడం లేదని ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి వృద్ధులకు, వితంతువులకు సకాలంలో పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, జలమండలి మేనేజర్ తేజ, లక్ష్మణ్‌యాదవ్, ఎలక్ట్రికల్ విభాగం నుంచి కృష్ణ, శానిటేషన్ సిబ్బంది చైతన్య, ఓం ప్రకాష్, బీఆర్ఎస్ నాయకులు గడ్డం నర్సింగ్‌రావు, డివిజన్ నాయకులు మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, పోచయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజూముదిరాజ్, యువ నాయకుడు చిటగోరు కృష్ణ

పదేళ్లుండి మీరేం చేశారు..?

కార్పొరేటర్ పండాలపై కాంగ్రెస్ శ్రేణుల ధ్వజం

ఫతేనగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి కుంటుపడిందని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు మండిపడుతున్నాయి. ఫతేనగర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ఉద్ధేశించి కార్పొరేటర్ చెప్పడాన్ని కాంగ్రెస్ నాయకులు తప్పు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి పదేండ్లు బీఆర్ఎస్ పాలనలో ఏంచేశారని నాగిరెడ్డి, లక్ష్మయ్య, యుగంధర్‌రెడ్డి, సూరజ్‌తివారీ బాలానగర్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పార్టీ సీనియర్ నాయకుడు కే.రాజూముదిరాజ్, మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చిటగోరు కృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలే అయ్యిందని సీఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో పెరుగుతున్న విశ్వాసాన్ని చూసి ఓర్వలేక వారు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తే ఊరుకోమని వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.



పూజల్లో కార్పొరేటర్ ఆవుల దంపతులు

బాలానగర్ చరబండరాజునగర్‌లో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి దంపతులకు స్వామి తీర్థ ప్రసాదాలు, పట్టు వస్త్రాలు అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

- బాలానగర్, (ఆంధ్రజ్యోతి)

ఇసుక వ్యాపారులకు ఇబ్బందులు కలిగించొద్దు

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్లకు లేఖరాసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇసుక వ్యాపారులతో ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, మార్చి5(ఆంధ్రజ్యోతి): ఇసుక సరఫరాపై ప్రజలకు, ఇసుక వ్యాపారులకు ప్రభుత్వం అవగాహన కల్పించాలని అలా కాకుండా వారిపై కేసుల పేరుతో భయబ్రాంతులకు గురిచేయడంపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ఇసుకవ్యాపారులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇరవై ఏళ్లుగా ఇసుక వ్యాపారం చేసుకుంటూ పొట్టపోసుకుంటున్నామని ఇన్నేళ్లుగా ఏ ప్రభుత్వం తమని ఇబ్బందులకు గురిచేయలేదన్నారు. ఇటీవల కొంతకాలంగా పోలీసులు, రెవిన్యూ అధికారులు ఇసుక వాహనాలను సీజ్ చేస్తున్నారని, వేలకు వేలు ఫైన్‌లు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నో ఏళ్లుగా ఇసుక వ్యాపారమే జీవనోపాధిగా చేసుకుని బతుకుతున్నవారిపై పోలీసులు, రెవిన్యూ అధికారులు ఇబ్బందులు పెట్టడం సరికాదని ఎమ్మెల్యే కృష్ణారావు కలెక్టర్.. సైబరాబాద్ పోలీస్‌కమిషనర్‌లకు లేఖలు రాశారు. బడుగు బలహీనవర్గాలకు చెందిన ఎంతోమంది ఇందులో జీవనపాధి పొందుతున్నారు. నిబంధనల మేరకే లారీల ద్వారా తీసుకువచ్చి ఒక ప్రాంతంలో నిల్వచేసుకుంటున్నారు. చాల కాలనీలలో ఇరుకు రోడ్లు.. చిన్న చిన్న బిల్డర్లు వారికి సరిపడా ట్రాక్టర్‌ల ద్వారా మాత్రమే తీసుకుంటారని, అందరూ లారీలలో కొనడం సాధ్యం కాదన్నారు. ఇసుక వ్యాపారులపై పోలీసుల దాడులు ఆపాలంటూ లేఖలో పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ


సీఓ భాస్కర్‌రెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

గచ్చిబౌలి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో లింక్‌రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, కొన్ని లింక్‌రోడ్లకు నిధులు మంజూరైనా సాంకేతిక కారణాలవల్ల పనులు మధ్యలో ఆగిపోయాయని, వాటిని తిరిగి కొనసాగించాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం ఆయన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి జీహెచ్ఎంసీ సీఈ భాస్కర్‌రెడ్డితో చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గాంధీ లింక్‌రోడ్ల నిర్మాణానికి, నాలా విస్తర్ణ పనులకు నిధులు మంజూరు చేయాలని, గంగారం చెరువు అలుగు నుంచి శంకర్‌నగర్ నాలా విస్తీర్ణ పనులు చేపట్టాలన్నారు. భవానీపురం నాలా పనులు, ఖాజాగూడ పెద్దచెరువు నుంచి ఎల్లమ్మ చెరువు వరకు పనులు పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలంలోపు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ కోరారు. ఇందుకు స్పందించిన భాస్కర్‌రెడ్డి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.



రోడ్డు ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులు

మసీద్‌బండలో ఆక్రమణల తొలగింపు

గచ్చిబౌలి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని మసీద్‌బండ గ్రామంలో రోడ్డు విస్తీర్ణ పనులలో భాగంగా జీహెచ్ఎంసీ అధికారులు ఆక్రమణలను తొలగించారు. గచ్చిబౌలి పోలీసుల బందోబస్తు మధ్య జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎక్స్‌కవేటర్ సాయంతో దుకాణ సముదాయాల ముందు కొందరు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండగా వాటిని తొలగించారు. ఈ రోడ్డు ఆక్రమణ తొలగించేందుకు మరో రెండు రోజులు పడుతుందని అధికారులు తెలిపారు. పాతముంబయ్ రహదారి నుంచి గచ్చిబౌలి బొటానికల్ గార్డెన్ 100 అడుగుల రోడ్డు విస్తీర్ణ పనులను తిరిగి ప్రారంభించనున్నట్టు అధికారులు వివరించారు. బొటానికల్ గార్డెన్ నుంచి మసీద్ బండ వరకు రోడ్డు విస్తీర్ణ పనులు పూర్తైనా గ్రామం మధ్యలో సాంకేతిక కారణాలతో గ్రామస్థులు కోర్టుకు వెళ్లడంతో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయి. తిరిగి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.


గాయని కల్పనను పరామర్శిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

గాయని కల్పనను పరామర్శించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ప్రముఖ గాయని కల్పన ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలుసుకొని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు హోలిస్టిక్ సీఈఓ సుబ్బారావుతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని కార్పొరేటర్ అన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో షష్ఠి మహోత్సవం

భెల్‌కాలనీ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): భెల్ కాలనీలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం షష్ఠి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉదయం సుబ్రహ్మణ స్వామికి విశేష ఫల పంచామృతాభిషేకం, అర్చనలు జరిగాయి. సాయంత్రం సుగంధ పుష్పాలతో అలంకరించిన మండపంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవ విగ్రహాలను అలంకరించి దివ్య కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. మహోత్సవ పూజల్లో కాలనీవాసులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

రేపు 'చలో హైదరాబాద్' : సీఐటీయూ


కమిషనర్ సాబేరు అలీకి వినతి పత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

దుండిగల్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించాలి, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి, కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలి అనే డిమాండ్లతో మార్చి 7న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని మేడ్చల్ జిల్లా సీఐటీయూ నాయకులు ఎం.చంద్రశేఖర్ అన్నారు. ఈ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రంతో కార్మికులతో కలిసి బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, కమిషనర్ సాబేరు అలీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు చంద్రశేఖర్,యూనియన్ ఉపాధ్యక్షులు పెంటయ్యలు మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు ప్రతీ నెలా మొదటి తేదీనే అందిస్తామని వాగ్దానం చేసినా అమలు పర్చడం లేదన్నారు. పని చేసిన అన్ని రోజులకు వేతనం పూర్తిగా ఇవ్వడం లేదన్నారు. వారాంతపు సెలవులు అమలు చేయడం లేదని, ఆదివారాలు కూడా పని చేయించుకుంటున్నారని, కాబట్టి కనీస వేతనం రూ. 26 వేలు చేయాలని కోరారు. కార్మికుల చదువు, నైపుణ్యతను గుర్తించి, అర్హతలను బట్టి జవాన్లు, డ్రైవర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగశేషు, సత్యనారాయణ, జయపాల్, చెన్నయ్య, మణి, వెంకటమ్మ, బుజ్జి ఉన్నారు.

8న నీటి సరఫరా బంద్

హైదరాబాద్ సిటీ, మార్చి5 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 8న నగరంలోని పలు ప్రాంతాలకు నీటి సరఫరాలో అంతరాయం తలెత్తనున్నట్లు వాటర్‌బోర్డు అధికారులు ప్రకటించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా బీహెచ్ఈఎల్ జంక్షన్ దగ్గర ఫ్లై ఓవర్ నిర్మిస్తుండగా.. ఈ పనులకు ఆటంకం కలగకుండా ఎన్‌హెచ్ఏఐ వినతి మేరకు అక్కడున్న వాటర్‌బోర్డు పీఎస్సీ పైపులైన్‌ను మరో ప్రాంతానికి మార్చనున్నారు. బీహెచ్ఈఎల్ వద్ద గల పీఎస్సీ 1500 ఎంఎం డయా పైపులైన్‌కు జంక్షన్ పనులు చేపట్టనున్నారు. ఈ పనులు శనివారం ఉదయం 6 గంటల నుంచి అదే రోజు సాయంత్రం 6 గంటల వరకు జరగనున్నాయి. జంక్షన్ పనుల నేపథ్యంలో నీటి సరఫరా నిలిపివేయడంతో ఎర్రగడ్డ, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట్, కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి, మూసాపేట్, జగద్గిరిగుట్ట, ఆర్సీపురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్, దీప్తిశ్రీనగర్, బీరంగూడ, అమీన్‌పూర్, నిజాంపేట్ తదితర ప్రాంతాలకు నీటిసరఫరాలో అంతరాయం తలెత్తుతుందని అధికారులు ప్రకటించారు. పలు ప్రాంతాలకు లోప్రెజర్‌తో నీటి సరఫరా కానుండడంతో నీటిని పొదుపుగా వాడుకోవాలని వాటర్‌బోర్డు అధికారులు వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.


సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో కార్పొరేటర్ సతీష్‌గౌడ్

సంత్ సేవాలాల్ మహారాజ్‌కు నివాళి

ఫతేనగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రతీ ఒక్కరు సమానత్వంతో జీవించాలని తపించిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. బుధవారం ఫతేనగర్ డివిజన్ ఎల్‌బీఎస్‌నగర్ మోచీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మోచీ సంఘం పెద్దలు లక్ష్మణ్, సంతోష్, సంజీవ్, జయప్రకాష్, గౌడ్, డేవిడ్ పాల్గొన్నారు.

విజయదుర్గ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

బాలానగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): బాలానగర్ చరబండరాజునగర్ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. బుధవారం చివరి రోజు సంకష్ట విజయగణపతి సహిత విజయదుర్గ ధ్వజస్తంభప్రతిష్ఠాపన చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


గతంలో ఆలయాన్ని సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ (ఫైల్)

ఆలయ భూముల పరిరక్షణకు 'హైడ్రా' సిద్ధం

జీడిమెట్ల, మార్చి 5(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భూములను కబ్జాచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి హైడ్రా అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే నోటీసులు జారీ చేసిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు రెండు రోజుల్లో ఫామ్-6 నోటీసులు మరోమారు జారీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అనంతరం ఆలయాలు, కులసంఘాల ముసుగులో భారీఎత్తున కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను కబ్జాచేసి గదులు, ప్రహరీలు నిర్మించిన వారిపై కేసులు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నారు. అదేవిధంగా ఈ అక్రమ నిర్మాణాలను భారీ బందోబస్తు మధ్య కూల్చివేయడానికి సన్నద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ భూములకు మోక్షం రానుందని స్థానికులు పేర్కొంటున్నారు.

శంభీపూర్‌లో శివాజీ విగ్రహం ఆవిష్కరణ

దుండిగల్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : శివాజీ అనే వ్యక్తి లేకుంటే ఈ రోజు దేశం ఇంత ప్రశాంతంగా ఉండేది కాదు. హిందూ చైతన్యమే పరమావధిగా పని చేయాలని ఎంపీ ఈటల రాజేందర్, నిజాంపేట్ ఎంపీ అరవింద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఇద్దరు ఎంపీలు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూధర్మంపై జరుగుతున్న అరాచకాలను ఎదుర్కొనడానికి అందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. వీహెచ్‌పీ తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి ముడుపు యాదిరెడ్డి పాల్గొని సందేశం ఇచ్చారు. ఈ విగ్రహావిష్కరణలో మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఎస్ మల్లారెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు మల్లేష్, దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శులు దుండిగల్ విఘ్నేష్, గిరివర్ధన్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, శ్యామ్‌రావు, కార్పొరేటర్లు రావుల శేషగిరి, బీజేపీ నాయకులు భరత్ సింహారెడ్డి, విజయలక్ష్మి, గొనె మల్లారెడ్డి, విగ్రహదాత, కార్యక్రమ నిర్వాహకులు క్యాసారం శ్రీనివాస్ యాదవ్, సతీష్‌బాబు, రాజు, గణేష్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి



జీహెచ్ఎంసీ సీఈ భాస్కర్‌రెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో లింక్‌రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, కొన్ని లింక్‌రోడ్లకు నిధులు మంజూరైనా సాంకేతిక కారణాలవల్ల పనులు మధ్యలో ఆగిపోయాయని, వాటిని తిరిగి కొనసాగించాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం ఆయన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి జీహెచ్ఎంసీ సీఈ భాస్కర్‌రెడ్డితో చర్చించారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. లింక్‌రోడ్ల నిర్మాణానికి, నాలా విస్తర్ణ పనులకు నిధులు మంజూరు చేయాలని, గంగారం చెరువు అలుగు నుంచి శంకర్‌నగర్ నాలా విస్తరణ చేపట్టాలన్నారు. భవానీపురం నాలా పనులు, ఖాజాగూడ పెద్దచెరువు నుంచి ఎల్లమ్మ చెరువు వరకు పనులు పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలం లోపు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ కోరారు. ఇందుకు స్పందించిన భాస్కర్‌రెడ్డి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని గాంధీ తెలిపారు.

ఎల్‌ఓసీ అందజేత



మియాపూర్ న్యూకాలనీకి చెందిన నల్లపరాజు సీతామహాలక్ష్మి ఆస్పత్రిలో చికిత్స పొంది అనంతరం వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంది. ఈమేరకు ఆమెకు మంజూరైన రూ. 2.50 లక్షల ఎల్ఓసీ పత్రం బుధవారం ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్ ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

- హైదర్‌నగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి)

సన్నీకి వీడ్కోలు



సన్నీ దంపతులను సత్కరించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

గచ్చిబౌలి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని 8వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్‌గా పనిచేసిన సన్నీ ఇటీవల డీఐజీ పదోన్నతిపై వెళ్లిన ఆయనను బుధవారం బెటాలియన్‌లో కుటుంబ సమేతగా ఘనంగా సత్కరించారు. ప్రస్తుత కమాండెంట్ ఎం.రామకృష్ణ ఆధ్వర్యంలో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ అంతా తరలివచ్చారు. అంతకు ముందు సన్నీ కుటుంబ సభ్యులను సత్కరించి పోలీస్ వాహనంపై బెటాలియన్‌లో ఊరేగించారు. వాహనాన్ని పోలీస్ సిబ్బంది తాళ్లతో లాగారు. ఇలాంటి వీడ్కోలు గతంలో ఎవ్వరికీ జరగలేదని స్థానికులు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్లు బీవీ రెడ్డి, సహాయ కమాండెంట్లు శీతారాం, నాగభూషనం, పార్థసారధి రెడ్డి, రహమాన్, రాంబాబు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుంభమేళా ఎంతో అద్భుతం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వక్తలు

చందానగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ప్రయాగరాజ్‌లో జరిగిన కుంభమేళా శాస్త్రీయంగా, సాంకేతికంగా ఆధ్యాత్మికంగా ఎంతో అద్భుతమని ప్రముఖ వక్త, కవయిత్రి అంజుపొద్దర్ అన్నారు. సుమన్ మహిళా దక్షత సమితి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ సరోజ్ బజాజ్ ఆధ్వర్యంలో కళాశాలలో కుంభమేళా అంశంపై ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పలువురు ప్రముఖులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాని ప్రారంభించారు. అనంతరం ఆమె పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. సూర్యుడు, చంద్రుడు, బృహస్పతి గ్రహాలు వెర్వేరు రాశిలో ఉండి ఒకే రాశిలోకి రావడంతో భూమి, సముద్రాలలో ప్రత్యేక పీడనం(శక్తులు) ఏర్పడుతాయని, దాంతో కుంభమేళా ప్రారంభం అవుతుందని తెలిపారు. దీనికి వెనుక ఎంతో శాస్త్రీయత దాగి ఉందన్నారు. దేవతలు, రాక్షసులు అమృతం కోసం పాల సముద్రాన్ని మద్దించినప్పుడు అమృతాన్ని మోహిని దేవతలకు, రాక్షసులకు పంచేటప్పుడు భూమిపై నాలుగు చుక్కలు పడిన చోటో ప్రయాగరాజ్, నాసిక్ ఉజ్జయిని, హరిద్వార్‌లలో ఉన్న జీవనదులు పుణ్యస్నానాలు చేయడం ఆధ్యాత్మికంగా ఎంతో పవిత్రమైందన్నారు. సుమారుగా 66 కోట్ల మంది పుణ్యస్నానాలు చేయడం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, వక్త శీల్‌కుమార్ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

1600 గజాలలో పార్కు

- కబ్జా నుంచి కాపాడిన స్థలంలో ప్రారంభమైన అభివృద్ధి పనులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న జవహర్ కాలనీ వాసులు

ప్రభుత్వం ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిచాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది. ప్రతి ఒక్కరూ బిజీ లైఫ్‌లో వివిధ కారణాలవల్ల వత్తిడికి గురై మానసిక ప్రశాంతతను కోల్పోయి అనారోగ్యాలకు గురవుతున్నారు. దీనిని అధిగమించడానికి ఒక్కటే మార్గం నేచురల్ రిసోర్స్, అందులో భాగంగానే చందానగర్ డివిజన్‌లోని జవహర్ కాలనీలో ఆహ్లాదాన్ని పొందడానికి పార్కుల అభివృద్ధి, వ్యాయామం, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది.



చందానగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్‌లోని జవహర్ కాలనీలో కమ్యూనిటీ అవసరాల కోసం 1600 గజాల స్థలాన్ని జీహెచ్ఎంసీ కేటాయించింది. కొందరు దానిని కబ్జా చేసేందుకు యత్నించగా కాలనీవాసులు వారి నుంచి స్థలాన్ని కాపాడారు. ఆ స్థలంలో చక్కటి పార్కుతో పాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే, కార్పొరేటర్, అధికారులకు పలుమార్లు జవహర్ కాలనీ వాసులు వినతి పత్రాలు అందజేశారు.

గతంలో పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు..

నేడు పూల మొక్కలు, పచ్చన్ని చెట్లు..

జవహర్ కాలనీలో 1600 వందల గజాల స్థలాన్ని కమ్యూనిటీ అవసరాల కోసం స్థలాన్ని వదిలారు. అందులో ఏపుగా పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు వేలిశాయి. దీంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని స్థానికులు అధికారులకు విన్నవించారు. కాలనీవాసుల కోరిక మేరకు రూ.10 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు పునాదులు పడ్డాయి. ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఓపెన్ జిమ్ పరికరాలు అమర్చుతున్నారు. నేడు పూలమొక్కలు, చెట్ల మధ్యలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు పునాధులు పడడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తిం చేస్తున్నారు.

కబ్జా చెర నుంచి రక్షణ

జవహర్ కాలనీలోని 1600 గజాల స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. కాలనీవాసులు గమనించి ఆ స్థలాన్ని కాపాడారు. ప్రస్తుతం ఆ స్థలంలో పార్కు ఏర్పాటు చేయడం ఎంతో అనందంగా ఉందని స్థానికులు అంటున్నారు.

సంతోషంగా ఉంది



కాలనీలో పార్కు ఏర్పాటుకు పనులు కొనసాగుతున్నాయి. అందులో చెట్లు, పూల మొక్కలు, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం పనులు చేపట్టారు. త్వరగా పనులు పూర్తిచేస్తే వేసవిలో పిల్లలు ఆడుకోవడానికి పార్కు వేదిక కానుంది. ఎంతో అనందంగా ఉంది.

- చారి, జవహర్ కాలనీ

ఆందోళనకు గురయ్యాం



పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు నగరం నుంచి పెద్దపెద్ద పహిల్ వాండ్ల బెదిరింపులకు అప్పట్లో గురయ్యాం. ఎన్ని అడ్డంకులొచ్చినా కాలనీవాసులం ఏకమై పార్కు స్థలాన్ని కాపాడుకున్నాం.

- సంగప్ప, జవహర్ కాలనీ

రూ.10 లక్షలు మంజూరు



కార్పొరేటర్‌గా గెలిచిన అనంతరం కాలనీ వాసులు పార్కు కోసం స్థలం ఉందని చెప్పారు. జవహర్ కాలనీలో పార్కు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి రూ. 10 లక్షలు మంజూరు చేయించాం. ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్, పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులను కూడా ఏర్పాటు చేస్తాం.

- మంజుల రఘునాథ్‌రెడ్డి, కార్పొరేటర్

మసీద్‌బండలో ఆక్రమణల తొలగింపు





ఎక్స్‌కవేటర్‌తో రోడ్డు ఆక్రమణలను తొలగిస్తున్న సిబ్బంది

గచ్చిబౌలి, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని మసీద్‌బండ గ్రామంలో రోడ్డు విస్తర్ణలో భాగంగా జీహెచ్ఎంసీ అధికారులు ఆక్రమణలను తొలగించారు. గచ్చిబౌలి పోలీసుల బందోబస్తు మధ్య జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎక్స్‌కవేటర్ సాయంతో దుకాణ సముదాయాల ముందు వ్యాపారులు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వాటిని తొలగించారు. ఈ రోడ్డు ఆక్రమణ తొలగించేందుకు మరో రెండు రోజులు పడుతుందని అధికారులు తెలిపారు. పాతముంబాయ్ రహదారి నుంచి గచ్చిబౌలి బొటానికల్ గార్డెన్ 100అడుగుల రోడ్డువిస్తర్ణ పనులు తిరిగి ప్రారంభించనున్నట్లు అధికారులు వివరించారు. బొటానికల్ గార్డెన్ నుంచి మసీద్ బండ వరకు రోడ్డు విస్తర్ణ పనులు పూర్తైనా గ్రామం మధ్యలో సాంకేతిక కారణాలతో గ్రామస్థులు కోర్టుకు వెళ్లడంతో తాత్కాలికంగా విస్తర్ణ పనులు నిలిచిపోయాయి. తిరిగి పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

గాయని కల్పనను పరామర్శించిన కార్పొరేటర్



ప్రముఖ గాయని కల్పన ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలుసుకొని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు హోలిస్టిక్ సీఈఓ సుబ్బారావుతో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని కార్పొరేటర్ అన్నారు. **- హైదర్‌నగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి)**

ఆధార్ కోసం పడిగాపులు



చందానగర్ మీ-సేవ కేంద్రం వద్ద ప్రజల క్యూ

చందానగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఆధార్ కార్డులో మార్పులు, చెర్పులు, అప్‌గ్రేడ్, తదితరాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక రోజుకు కేవలం 20 దరఖాస్తులను అప్‌గ్రేడ్ చేసేందుకు అవకాశం ఉండడంతో వందల సంఖ్యల్లో ప్రజలు వస్తున్నారు. దీంతో ఆధార్ కేంద్రాలవద్ద గుమిగూడుతున్నారు. చంటిపిల్లలు, బాలింతలు, వృద్ధులు క్యూలో ఉండాల్సివస్తోంది. రోజువారీగా ఆధార్ కార్డుల నమోదు సంఖ్యను అప్‌గ్రేడ్‌లను పెంచితే తప్ప ప్రజలకు ఇబ్బందులు తప్పడం కష్టగానే ఉంది. చందానగర్ మీ-సేవా కేంద్రం వద్ద బుధవారం ఉదయం 7గంటలకే క్యూలో ఉన్నారు.

చిత్రలేఖన పోటీల్లో విజేతలకు అవార్డులు



జ్ఞాపికను అందుకుంటున్న విద్యార్థిని నందినిశ్రీ

భెల్‌కాలనీ, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా గత వారం క్రితం విద్యార్థులకు చిత్రలేఖన పోటీ లు నిర్వహించారు. బీహెచ్ఈఎల్ యాజమాన్యం, రాష్ట్ర కార్మిక శాఖ, జాతీయ భద్రతా మండలి సంయుక్త ఆధ్వర్యంలో కాలనీలోని కమ్యూనిటీ సెంటర్‌లో నిర్వ హించిన చిత్రలేఖన పోటీల్లో దాదాపు 500మంది విద్యార్థులతో పాటు 12 మంది స్పెషల్ కేర్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో స్పెషల్ కేర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. స్పెషల్ కేర్ పాఠశాలకు చెందిన నందినిశ్రీకి ప్రత్యేక అవార్డును ప్రకటించగా గెలుపొందిన వారికి రవీంద్రభారతిలో జరిగిన వేడుకలో అవార్డులు, సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్ హాజరు కాగా, డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ తెలంగాణ చాప్టర్ చైర్మన్ రాజ్‌గోపాల్ రావు, వెల్ఫేర్ అధికారి సత్యబాబు, తదితరులు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపోందిన విద్యార్థులకు భెల్ ఈడీ కేబీ రాజా, ఉన్నతాధికారులు అభినందలు తెలిపారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో షష్ఠి మహోత్సవం

భెల్‌కాలనీ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): భెల్ కాలనీలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం షష్ఠి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఉదయం సుబ్రహ్మణ స్వామికి విశేష ఫల పంచాంమృతాభిషేకం, అర్చనలు జరిగాయి. సాయంత్రం సుగంధపు ష్పాలతో అలంకరించిన మండపంలో వల్లీదేవసేన సేమత సుబ్రహ్మణ్యస్వామి ఉత్సవ విగ్రహాలను అలంకరించి దివ్య కల్యాణ మహోత్సవం నిర్వహించారు. కాలనీవాసులు, కార్మికులు పాల్గొన్నారు.

8న నీటి సరఫరా బంద్



హైదరాబాద్ సిటీ, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఈనెల 8న నగరంలోని పలు ప్రాంతాలకు నీటి సరఫరాలో అంతరాయం తలెత్తనున్నట్లు వాటర్‌బోర్డు అధికారులు ప్రకటించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా బీహెచ్ఈఎల్ జంక్షన్ దగ్గర ఫ్లైఓవర్ నిర్మిస్తుండగా.. ఈ పనులకు ఆటంకం కలగకుండా ఎన్‌హెచ్ఏఐ వినతి మేరకు అక్కడున్న వాటర్‌బోర్డు పీఎస్సీ పైపులైన్‌ను మరో ప్రాంతానికి మార్చనున్నారు. బీహెచ్ఈఎల్ వద్ద ఉన్న పీఎస్సీ 1500 ఎంఎం డయా పైపులైన్‌కు జంక్షన్ పనులు చేపట్టనున్నారు. ఈ పనులు శనివా రం ఉదయం 6 గంటల నుంచి అదే రోజు సాయంత్రం 6 గంటల వరకు జరగనున్నాయి. జంక్షన్ పనుల నేపథ్యంలో నీటి సరఫరా నిలిపివేయడంతో ఎర్రగడ్డ, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట్, కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి, మూసాపేట్, జగద్గిరిగుట్ట, ఆర్సీపురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్, దీప్తిశ్రీనగర్, బీరంగూడ, అమీన్‌పూర్, నిజాంపేట్ తదితర ప్రాంతాలకు నీటిసరఫరాలో అంతరాయం తలెత్తుతుందని అధికారులు ప్రకటించారు. పలు ప్రాంతాలకు లోప్రెజర్‌తో నీటి సరఫరా కానుండడంతో నీటిని పొదుపుగా వాడుకోవాలని వాటర్‌బోర్డు అధికారులు వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

మసీద్‌లకు ట్యాంకర్లతో నీటి సరఫరా

గచ్చిబౌలి, మార్చి 5(ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసం సందర్భంగా కొండాపూర్ డివిజన్‌లోని మసీద్‌లకు నీరు సరఫరా సక్రమంగా చేయాలని కార్పొరేటర్ హమీద్‌పటేల్ వాటర్‌వర్క్స్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు వారు హఫీజ్‌పేట, కొండాపూర్, అంజయ్యనగర్ ప్రాంతాల్లోని మసీద్‌లకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసినట్లు కార్పొరేటర్ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు



మియాపూర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): భవానీపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.30గంటల వరు రాజేంద్రరెడ్డికాలనీ, అమీన్‌పూర్ మెయిన్‌రోడ్, పద్మజకాలనీలో విద్యుత్ ఉండదన్నారు. సురక్షా విద్యుత్ ఫీడర్ పరిధిలోని విద్యానగర్, సురక్షాఎన్‌క్లేవ్, రాజేంద్రరెడ్డినగర్, సత్యఎన్‌క్లేవ్, సుభోదయ కాలనీ, అపర్ణ హెచ్‌టీ సర్వీస్ భవానీపురం, రెడ్డికాలనీ, శంకర్‌నగర్‌లో విద్యుత్ ఉండదన్నారు. భిక్షపతి ఫీడర్ పరిధిలో భిక్షపతి ఎన్‌క్లేవ్, జవహర్‌కాలనీ రోడ్ 4,5,6, కైలాస్‌నగర్, శ్రీదేవి థియేటర్ రోడ్డు, ఎస్‌వీఎస్ ఇన్‌ఫ్రా ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

- మదీనగూడ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కాణంగా గురువారం మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5.30గంటల వరకు స్వర్ణపురికాలనీ, రోడ్డు నంబర్ 1-14, పీఎనగర్, అరబిందోకాలనీ, జేపీనగర్, నాగార్జున ఎన్‌క్లేవ్‌లో దత్త సాయినగర్‌లో విద్యుత్ ఉండదన్నారు.

శ్రీహరికి నివాళి



చందానగర్ సర్కిల్ కార్యాలయం యూసీడీ విభాగంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న తీగల శ్రీహరి అకస్మాత్తుగా బుధవారం మృతి చెందాడు. సర్కిల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

- చందానగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి)

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు

భెల్‌కాలనీ/ చందానగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం 9 గంటలకు పరీక్షలు ప్రారంభించిన అధికారులు విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. పరీక్ష కేంద్రాలపై ఇంటర్మీడియెట్ బోర్డు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం, బార్‌కోడ్ ద్వారా కేంద్రం తెలుసుకునే వీలును కల్పించడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకున్నారు. 9 గంటలకు గేట్లను మూసివేసి పరీక్ష సమయానికి ప్రారంభించారు. దివ్యాంగ విద్యార్థులను పరీక్ష నిర్వాహకులు దగ్గరుండి కేంద్రంలోకి తీసుకెళ్ళారు. కేంద్రంలో తాగునీటి సౌకర్యం కల్పించి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు చేపట్టారు. కేంద్రంలో మొత్తం 884 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి అధికారులు ఏర్పాటు చేయగా 881 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.







చందానగర్, లింగంపల్లి, బీహెచ్ఈఎల్‌లో పరీక్ష కేంద్రాలకు పరుగులు తీస్తున్న విద్యార్థులు

- చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 6 పరీక్ష కేంద్రాలో జరిగిన ఇంటర్ పరీక్ష విద్యార్థులు ఉదయం 8 గంటలకు చేరుకున్నారు. హాల్ టికెట్లను నోటీస్ బోర్డుపై చూసుకొని రూంలోకి వెళ్లారు.

మాజీ కార్పొరేటర్‌కు మాతృ వియోగం



అరవిందబాయి

రాయదుర్గం, మార్చి 5(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా మాతృమూర్తి అరవిందబాయి బుధవారం ఖాజాగూడలోని స్వగృహంలో కన్నుమూశారు. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి సాయిబాబాకు సానుభూతి తెలిపారు.

పాఠశాల భవనం పైనుంచి పడిన విద్యార్థి మృతి

మియాపూర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): పాఠశాల భవనం పైనుంచి పడి గాయాలపాలైన విద్యార్థి మృతి చెందాడు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై నర్సింహరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మియాపూర్ గోకుల్ ప్లాట్స్‌కు చెందిన రవికుమార్, వాసంతి దంపతుల కుమారుడు హరీష్‌చంద్ర ప్రసాద్ స్థానికంగా ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతుండేవాడు. సోమవారం పాఠశాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో ఆ విద్యార్థి పాఠశాల ఐదవ అంతస్తు నుంచి కిందపడి తీవ్ర గాయాలకు గురయ్యాడు. దీంతో ఉపాధ్యాయులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని పాఠశాల ముందు విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేశారు. తల్లిదండ్రులు బాలుడి ఆర్గాన్స్‌ను యశోద ఆస్పత్రికి డోనేట్ చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



చింతల్ ఎన్ఆర్ఐ కళాశాలలోకి పరీక్ష రాసేందుకు గుంపులుగా వెళుతున్న విద్యార్థులు

- 428 మంది పరీక్షలకు గైర్హాజరు

పేట్‌బషీరాబాద్/కుత్బుల్లాపూర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థులు తల్లిదండ్రులతో కలసి సమయానికి పది నిముషాల ముందే చేరుకున్నారు. కొన్ని కేంద్రాల వద్ద ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జాం అవడంతో విద్యార్థులు అవస్థలు పడ్డారు. నియోజకవర్గంలోని బాచుపల్లి మండలంలో 21, దుండిగల్ మండలంలో 6, కుత్బుల్లాపూర్ మండలంలో 15 పరీక్ష కేంద్రాలను బోర్డు అధికారులు ఏర్పాటు చేశారు. 42 కేంద్రాల్లో 22,621మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 22,193 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 428మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. మొదటిరోజు పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రశాంతంగా జరిగాయి. అధికారులు పరీక్ష సెంటర్ల వద్ద అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు.



తండ్రి బైక్‌పై వెళ్తూ చదువుతున్న ఓ యువకుడు



చింతల్‌లో ఓ పరీక్షహాలుకు ఒక్క నిమిషం ముందు పరుగెత్తుకుంటూ వస్తున్న విద్యార్థి



కొంపల్లిలోని పరీక్షకేంద్రం వద్ద గుమిగూడిన విద్యార్థులు, తల్లిదండ్రులు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

మౌలిక వసతుల కల్పనకు కృషి

గాజులరామారం, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని సుభాష్‌చంద్ర బోస్‌నగర్, కైసర్‌నగర్‌లలో రూ.33 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను, రూ.22 లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, నాయకులు, కాలనీ సంక్షేమసంఘం సభ్యులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో పాల్గొన్న బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, అరవింద్

శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీలు

దుండిగల్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : శివాజీ అనే వ్యక్తి లేకుంటే ఈ రోజు దేశం ఇంత ప్రశాంతంగా ఉండేది కాదు. హిందూ చైతన్యమే పరమావధిగా పని చేయాలని ఎంపీ ఈటల రాజేందర్, నిజాంపేట్ ఎంపీ అరవింద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఇద్దరు ఎంపీలు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూ ధర్మంపై జరుగుతున్న అరాచకాలను ఎదుర్కొనడానికి అందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. వీహెచ్‌పీ తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి ముడుపు యాదిరెడ్డి పాల్గొని సందేశం ఇచ్చారు. ఈ విగ్రహావిష్కరణలో మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఎస్ మల్లారెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు మల్లేష్, దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శులు దుండిగల్ విఘ్నేష్, గిరివర్ధన్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, శ్యామ్‌రావు, కార్పొరేటర్లు రావుల శేషగిరి, బీజేపీ నాయకులు భరత్ సింహారెడ్డి, విజయలక్ష్మి, గొనె మల్లారెడ్డి, విగ్రహదాత, కార్యక్రమ నిర్వాహకులు క్యాసారం శ్రీనివాస్ యాదవ్, సతీష్‌బాబు, రాజు, గణేష్ తదితరులు ఉన్నారు.



గతంలో ఆలయాన్ని సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్(ఫైల్)

ఆలయ భూముల పరిరక్షణకు 'హైడ్రా' సిద్ధం

జీడిమెట్ల, మార్చి 5(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భూములు కబ్జాచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి హైడ్రా అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే నోటీసులు జారీ చేసిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు రెండు రోజుల్లో ఫామ్-6 నోటీసులు మరోమారు జారీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అనంతరం ఆలయాలు, కులసంఘాల ముసుగులో భారీఎత్తున కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను కబ్జాచేసి గదులు, ప్రహరీలు నిర్మించిన వారిపై కేసులు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నారు. అదేవిధంగా ఈ అక్రమ నిర్మాణాలను భారీ బందోబస్తు మధ్య కూల్చివేయడానికి సన్నద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. త్వరలోనే శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ భూములకు మోక్షం రానుందని స్థానికులు పేర్కొంటున్నారు.



లక్ష్మణ్ సమక్షంలో సీఐటీయూలో చేరుతున్న సెంట్రింగ్ కార్మికులు

కార్మిక హక్కులపై నిరంతర పోరాటం చేస్తాం

షాపూర్‌నగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): కార్మిక హక్కులు, చట్టాల అమలుకు పోరాడేది సీఐటీయూ ఒక్కటేనని కుతుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ అన్నారు. బుధవారం షాపూర్‌నగర్‌లోని సీపీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సెంట్రింగ్ కార్మికులు లక్ష్మణ్ సమక్షంలో సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండల పరిధిలో సెంట్రింగ్ కార్మికులు మా నాయకత్వంపై ఉన్న నమ్మకంతో సంఘంలో చేరారని తెలిపారు. సెంట్రింగ్ కార్మికులకు గుత్తేదారులు, బిల్డర్ల నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారికి అండగా ఉంటామని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు గుర్తింపు కార్డులు ఉన్నా ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని మొత్తం దళారులపరం అవుతోందన్నారు. పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు సంవత్సరాలు గడిచినా న్యాయం జరగడం లేదన్నారు. కార్యక్రమంలో సెంట్రింగ్ కార్మిక సంఘం నాయకులు కృష్ణ, మధు, దిగంబర్, చంద్రకాంత్, దీపక్, మారుతి, కిషోర్, రవి, కరీం, రోషన్, సుధా, సతీష్‌లు పాల్గొన్నారు.

తాగునీటి వృథాను అరికట్టాలి

షాపూర్‌నగర్, మార్చి 5(ఆంధ్రజ్యోతి): అధికారుల అలసత్వంతో ప్రజలకు ఉపయోగపడాల్సిన తాగునీరు రోడ్డుపాలవుతోంది. గాజులరామారం ప్రధాన రహదారి నుంచి సంజయ్‌గాంధీనగర్ ఏడు గుడుల రోడ్డు ప్రారంభంలో తాగునీరు లీకేజీ వల్ల వృథాగా పోతుంది. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వృథాను అరికట్టి సక్రమంగా నీటిని అందించేలా చూడాలని కోరుతున్నారు.

అధికారుల నిర్ణయంతో

రోడ్డున పడ్డాం

ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2 బాధితుల నిరసన • జీవనోపాధి కల్పించాలి

దుండిగల్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): పేదల గుడిసెలను మాత్రమే కూలగొట్టి, ధనవంతుల కాలనీల్లో రోడ్లను కబ్జా చేసుకున్నా మిన్నకుండటం ఏమిటని నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2 బాధితులు హైడ్రా కూల్చివేతలపై నిరసిస్తూ బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. పక్కన ఉన్న బాలాజీ హిల్స్, కేటీఆర్ కాలనీ వాసులు నిత్యం తమ కాలనీ రోడ్ల మీదుగానే రాకపోకలు సాగిస్తున్నారు. వారు ఇచ్చిన ఫిర్యాదుతో తమ నిర్మాణాలను అధికారులు కూల్చడంపై ఈరోజు నిరసనకు దిగారు. ఆయా కాలనీల్లో రోడ్ల మీదకి ర్యాంప్‌లు నిర్మించడం, గ్రీనరీ కోసం జాలీలు నిర్మించి ఇష్టానుసారంగా రోడ్ల మీదకి వచ్చిన నిర్మాణాలను ఎందుకు తొలగించలేదని బాధితులు ప్రశ్నించారు. పేదలకు ఒక రకంగా అధికారులు వ్యవహరిస్తూ, పెద్దల కాలనీలకు మాత్రం వత్తాసు పలకడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా, మున్సిపల్ అధికారులు తీసుకున్న ఈ నిర్ణయంతో తాము రోడ్డున పడ్డామని, మాకు ఉపాధి కరువైందని, ఎలా బతకాలని అధికారులపై మండిపడ్డారు. పక్క కాలనీలో రోడ్లను ఆక్రమించినా, వాటిని ముట్టుకోకుండా కేవలం ఇందిరమ్మ కాలనీలో పేదల నివాసాలను కూల్చడం ఏమిటని ప్రశ్నించారు. ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న కమిషనర్ సాబేరు అలీ నేరుగా ఆందోళనకారుల వద్దకు వచ్చి విషయం తెలుసుకున్నారు. మా కాలనీల్లో నిర్మాణాలను కూల్చి, ఆ కాలనీలో ఎందుకు వదిలేశారని, వాటిని కూడా కూల్చాలని కమిషనర్‌ను కోరారు. అందుకు కమిషనర్ ఎక్కడెక్కడ ఇలాంటి నిర్మాణాలు ఉన్నాయో లిస్టు ఇస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని ఆందోళనకారులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆందోళనకారులంతా నగరంలోని హైడ్రా కార్యాలయానికి వెళ్లి ఇదే తరహాలో ఆందోళన చేపట్టి, అక్కడ కూడా వినతిపత్రం అందజేశారు. ఈ ఆందోళనలో ఇంద్రసేన, ఎంవి ఫరీజ్, కృష్ణకుమార్, శాంత, తులసి, సుధాకర్, నీలవేణి, రావూరి తిరుపతమ్మ, పద్మ, ఉషతో పాటు దాదాపు 50 మంది రాజీవ్‌గృహకల్ప వాసులు ఉన్నారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ కాలనీవాసులు



నిరసనకారులతో మాట్లాడుతున్న కమిషనర్ సాబేరు అలీ

జీవనోపాధికి దూరం



20 సంవత్సరాలుగా ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నాం. బతుకుదెరువు కోసం ఇళ్ల ముందు చిన్న వ్యాపారాలు నడుపుకుంటున్నాం. అలాంటిది తమపై కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదుతో తమ ఇళ్లను కూల్చి వేసి, మాకు జీవనోపాధి లేకుండా చేశారు. ఈ విషయంలో అధికారులు పునరాలోచన చేసి జీవనోపాధి చూపించాలి.

- రావూరి తిరుపతమ్మ, ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2

పేదలపై ప్రతాపం..



ఇళ్ల ముందు చిరు వ్యాపారాలు చేస్తూ, చాలీచాలని సంపాదనతో అప్పట్లో ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలో నివాసం ఉంటున్నాం. 20 సంవత్సరాలుగా లేని సమస్య, పక్క కాలనీలతో వచ్చిందా? ఆ కాలనీల్లో ఆక్రమణలు లేవా? మావి కూల్చినట్లు వాళ్లవి కూల్చలేరా? బడా బాబులను వదిలేసి, పేదలపై ప్రతాపం చూపడం ఏమిటి?. **- తులసి, ఇందిరమ్మకాలనీ ఫేజ్-2**

సరిహద్దులు దాటుతున్న వ్యర్థ రసాయన జలాలు

- డంపింగ్‌కు పాల్పడుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

జీడిమెట్ల, మార్చి 5(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని కొన్ని రసాయన పరిశ్రమలు అక్రమ పద్ధతిలో వ్యర్థ రసాయన జలాలను రాష్ట్ర సరిహద్దులను దాటిస్తున్నాయి. ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు తరలించాల్సిన రసాయనాలను కెమికల్ డబ్బాల్లో నింపి సరిహద్దులు దాటించి అక్రమంగా డంపింగ్ చేస్తున్నారు. ఇటీవల కాలంలో పీసీబీ అధికారులు పటిష్టమైన నిఘా ఏర్పాటుచేయడంతో పట్టపగలే గుట్టుచప్పుడు కాకుండా వ్యర్థాలను తరలిస్తున్నారు. పీసీబీ అధికారులు ఇలాంటి పరిశ్రమలపై గట్టి నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



డీసీఎంలో డబ్బాల్లో నింపి తరలిస్తున్న వ్యర్థ రసాయన జలాలు

8న నీటి సరఫరా బంద్

హైదరాబాద్ సిటీ, మార్చి5 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 8న నగరంలోని పలు ప్రాంతాలకు నీటి సరఫరాలో అంతరాయం తలెత్తనున్నట్లు వాటర్‌బోర్డు అధికారులు ప్రకటించారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా బీహెచ్‌ఈఎల్ జంక్షన్ దగ్గర ఫ్లై ఓవర్ నిర్మిస్తుండగా.. ఈ పనులకు ఆటంకం కలగకుండా ఎన్‌హెచ్ఏఐ వినతి మేరకు అక్కడున్న వాటర్‌బోర్డు పీఎస్సీ పైపులైన్‌ను మరో ప్రాంతానికి మార్చనున్నారు. బీహెచ్ఈఎల్ వద్ద గల పీఎస్సీ 1500 ఎంఎం డయా పైపులైన్‌కు జంక్షన్ పనులు చేపట్టనున్నారు. ఈ పనులు శనివారం ఉదయం 6 గంటల నుంచి అదే రోజు సాయంత్రం 6 గంటల వరకు జరగనున్నాయి. జంక్షన్ పనుల నేపథ్యంలో నీటి సరఫరా నిలిపివేయడంతో ఎర్రగడ్డ, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట్, కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి, మూసాపేట్, జగద్గిరిగుట్ట, ఆర్సీపురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్, దీప్తిశ్రీనగర్, బీరంగూడ, అమీన్‌పూర్, నిజాంపేట్ తదితర ప్రాంతాలకు నీటిసరఫరాలో అంతరాయం తలెత్తుతుందని అధికారులు ప్రకటించారు. పలు ప్రాంతాలకు లోప్రెజర్‌తో నీటి సరఫరా కానుండటంతో నీటిని పొదుపుగా వాడుకోవాలని వాటర్‌బోర్డు అధికారులు వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

రేపు చలో హైదరాబాద్ : సీఐటీయూ

దుండిగల్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించాలి, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి, కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలి అనే డిమాండ్లతో మార్చి 7న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని మేడ్చల్ జిల్లా సీఐటీయూ నాయకులు ఎం చంద్రశేఖర్ అన్నారు. ఈ డిమాండ్లతో కూడిన వినతి పత్రంతో కార్మికులతో కలిసి బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, కమిషనర్ సాబేరు అలీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు చంద్రశేఖర్,యూనియన్ ఉపాధ్యక్షులు పెంటయ్యలు మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు ప్రతీ నెలా మొదటి తేదీనే అందిస్తామని వాగ్దానం చేసినా అమలు పర్చడం లేదన్నారు. పని చేసిన అన్ని రోజులకు వేతనం పూర్తిగా ఇవ్వడం లేదన్నారు. వారాంతపు సెలవులు అమలు చేయడం లేదని, ఆదివారాలు కూడా పని చేయించుకుంటున్నారని, కాబట్టి కనీస వేతనం రూ. 26 వేలు చేయాలని కోరారు. కార్మికుల చదువు, నైపుణ్యతను గుర్తించి, అర్హతలను బట్టి జవాన్లు, డ్రైవర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగేషు, సత్యనారాయణ, జయపాల్, చెన్నయ్య, మణి, వెంకటమ్మ, బుజ్జి ఉన్నారు.



కమిషనర్ సాబేరు అలీకి వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

కల్వర్టు నుంచి దుర్వాసన.. ఇబ్బందుల్లో ప్రజలు

నిజాంపేట, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అంబీర్ చెరువును ఆనుకుని ఉన్న శ్రీబాలాజీ కల్వర్టు నుంచి దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని సామాజిక కార్యకర్త ఎస్.ఉదయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. నాలాపై కేవలం రేకులను బిగించారు. దీని కారణంగా విపరీతమైన దుర్గంధం బయటకు వెదజల్లుతోంది. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఫెన్సింగ్ వేసిన ప్రధాన రహదారి వరకు రేకులను కప్పి మరమ్మతులు చేస్తే బాగుంటుందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



దుర్గంధం వెదజల్లుతున్న కల్వర్టు

ప్రమాదకర ప్రయాణం.. పొంచి ఉన్న ప్రమాదం

కుత్బుల్లాపూర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసు అధికారులు ఎన్ని నిబంధనలు చేపట్టినా వాహనదారుల్లో చలనం లేకుండా పోతుంది. సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డు నుంచి సుచిత్రా వైపు స్కూటీపై ఓ యువకుడు హెల్మెట్ ధరించకుండా వెనకాల మరో ముగ్గురిని కూర్చొపెట్టుకొని దర్జాగా వెళ్లడం ఆంధ్రజ్యోతి కంటపడింది. సంబంధిత అధికారులు స్పందించి, ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటే ప్రమాదాలను నివారించడంతో పాటు, మరొకరు అలాంటి ప్రయాణం చేయకుండా ఉంటారని పలువురు సూచిస్తున్నారు.



స్కూటీపై నలుగురు వెళుతున్న దృశ్యం



నూతన మ్యాన్‌హోల్‌ను ఏర్పాటు చేసిన దృశ్యం

మ్యాన్‌హోల్ ఏర్పాటు చేసిన అధికారులు

కుత్బుల్లాపూర్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపూనగర్ పోచమ్మ దేవాలయం సమీపంలో శిథిలమైన మ్యాన్‌హోల్‌తో పొంచి ఉన్న ప్రమాదం అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ఈ నెల 3వ తేదీన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం సంబంధిత అధికారులు శిథిలమైన మ్యాన్‌హోల్‌ను తొలగించి, కొత్త మ్యాన్‌హోల్‌ను ఏర్పాటు చేశారు. సమస్యను పరిష్కరించడంతో ఆంధ్రజ్యోతికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



ఫైర్ సేఫ్టీపై అవగాహన

రంగారెడ్డినగర్ డివిజన్‌లోని నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థులకు ఫైర్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాన్ని జీడిమెట్ల ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ శేఖర్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

- పేట్‌బషీరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి)

టౌన్‌ప్లానింగ్‌లో అవినీతిని అరికట్టాలి

జీడిమెట్ల, మార్చి 5(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో రోడ్లు కబ్జాచేసి అక్రమషెడ్‌లు నిర్మించినా, అనుమతులు లేకుండా భారీ షెడ్‌లు ఏర్పాటు చేసుకున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పెద్దగా పట్టించుకోరు. కారణం వారికి అందాల్సిన తాయిలాలు భారీ మొత్తంలో అందుతుండటంతో ఈ నిర్మాణాల జోలికి వెళ్లడం మానేశారు. ముఖ్యంగా సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. న్యాక్ సిబ్బంది ప్రధాన సూత్రదారులుగా సాగుతున్న దందాలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవలకాలంలో అపురూపకాలనీలోని ఓ మెస్ సమీపంలోని విల్లాల ముందు ఓ వ్యక్తి పార్కింగ్ స్థలంలోకి వెళ్లకుండా రోడ్డుపైనే షెడ్ నిర్మించాడు. దీనిపై స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అభ్యంతరం తెలపడంతో మొదటి ఆపివేసిన అధికారులు, తిరిగి ఏర్పాటుకు సహకరించారని అసోసియేషన్ నాయకులు ఆరోపిస్తున్నారు. అలాగే మోడీ బిల్డర్స్ ఎదురుగా కొందరు వ్యక్తులు మిగులు భూముల్లో అక్రమ షెడ్‌లు నిర్మిస్తున్నారు. వీటికి ఎలాంటి అనుమతులు లేవని తెలిసినా సర్కిల్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. అదేవిధంగా ఎస్ఆర్ నాయక్‌నగర్, అపురూపకాలనీ, సుభాష్‌నగర్, సూరారంకాలనీ, సాయిబాబానగర్ ప్రాంతాల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకుండా మామూళ్ల మత్తులో తూలుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్‌లో సాగుతున్న అవినీతి, అక్రమాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



అపురూపకాలనీలో రోడ్డుపై అక్రమంగా నిర్మించిన షెడ్



అలరించిన నృత్యాలు

కొంపల్లి పురపాలకసంఘంలోని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

- పేట్‌బషీరాబాద్, మార్చి 5 (ఆంధ్రజ్యోతి)